ప్రజాశక్తి

గురువారం 8 ఫిబ్రవరి 2024 5

శ్రీ సత్యసాయి

మూగజీవాలతో వెళ్తున్న కంటైనర్ బోల్తా

ఇద్దరు వ్యక్తులు.. 35 ఆవులు మృతి

అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం కాశేపల్లి టోల్‌గేట్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. 40 ఆవులతో వెళ్తున్న ఓ కంటైనర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కంటైనర్‌లో ఉన్న ఇద్దరు వ్యక్తులు మరణించారు. 35 ఆవులూ మృత్యువాత పడ్డాయి.

కంటైనర్ వద్ద సహాయక చర్యలు చేపడుతున్న పోలీసులు

వార్త మెయిన్‌లో

డిఎఒ ఛాంబర్‌లో నిరసన తెలుపుతున్న వ్యకాసం నాయకులు, పేదలు, నిర్వాసితులు

అధికారుల వైఖరి సరికాదు

- పేదలను చర్చలకు పిలిచి అవమానిస్తారా..?
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి -పెనుకొండ

పేదలు, నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని, చర్చలకు పిలిచి అధికారులు అందుబాటులో ఉండకపోవడం పేదలను అవమానించడమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెనుకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని నాసన్, బెల్ భూ నిర్వాసితులకు పునరావాసం, స్థానికులకు ఉద్యోగాలు, సాగు భూములు, ఇళ్ల స్థలాలు, దళిత భూముల అన్యాక్రాంతం తదితర సమస్యలు పరిష్కారం కోసం బుధవారం నాడు సబ్‌కలెక్టర్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు, నిర్వాసితులను చర్చలకు ఆహ్వానించారు. చర్చల నిమిత్తం వ్యకాసం నాయకులు, నిర్వాసితులు సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లగా అక్కడ సబ్‌కలెక్టర్ అందుబాటులో లేరు. దీంతో నాయకులు అధికారుల తీరును నిరసిస్తూ కార్యాలయంలో డిఎఒ ఛాంబర్ వద్ద మోకాళ్లపై నొల్చొని నిరసన తెలిపారు. అధికారుల చర్యలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లడుతూ సబ్‌కలెక్టర్ అపూర్వ భరత్ చర్చల పేరుతో ఆహ్వానించి పేదలను అవమాన పరచడం ఇది రెండవ సారి అన్నారు. అధికారులు ఏదో న్యాయం చేస్తారని ఆశించి పేదలు కూలి పనులు వదులుకుని కార్యాలయం వద్దకొస్తే అధికారులు అందుబాటులో లేకపోవడం తగదన్నారు. పేదల సమస్యల పరిష్కారంపై అధికారులకు ఎందికంత నిర్లక్ష్యం అని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం చర్చలు జరపకపోతే సోమవారం నాడు పేదలను సమీకరించి సబ్ కలెక్టర్ కార్యాల యాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. తక్షణం సబ్‌కలెక్టర్ వచ్చి పేదలకు న్యాయం చేసేలా చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. వ్యకాసం, పేదల ఆందోళన విషయాన్ని డిఎఒ రమణ సబ్ కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. స్పందించిన సబ్ కలెక్టర్ గురువారం ఉదయం 11.30 గంటలకు చర్చిద్దామని ఫోన్‌లో తెలియజేశారు. దీంతో వారు నిరసనను విరమించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, భూ పోరాట కమిటీ సభ్యులు రామాంజనమ్మ, నరసింహ్మప్ప, జ్యోతి, నర్సింహా, వెంకట లక్ష్మమ్మ, రమీజా, గోపాల కృష్ణ, గంగాధర్, రహంతుల్లా పాల్గొన్నారు.

ఉసూరుమనిపించి..!





- పరిహారం ఊసేలేని బడ్జెట్..! ◆ సాగునీటికి అరకొరే.. ◆ రాష్ట్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లోనూ నిరాశే

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఓటాన్ అకౌంట్ బడ్జెట్ జిల్లాకు తీరని నిరాశనే మిగిల్చింది. గత బడ్జెట్‌ల మాదిరిగానే ఎలాంటి వ్యవసాయం, ప్రాజెక్టులు, చేనేత తదితర రంగాలకు సంబంధించి మొండి చేయినే చూపించింది. జిల్లాలో 2023లో తీవ్రమై వర్షాభావం నెలకొన్న తరుణంలో పరిహారం ప్రస్తావన ఈ బడ్జెట్‌లో చేస్తారని రైతులు ఆశించారు. ప్రభుత్వం కరువు ప్రస్తావనేది లేకుండానే బడ్జెట్‌ను ముగించేసింది. ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో వస్తున్న సమయంలో కనీసం ప్రకటనైనా చేస్తుందని రైతులు ఎదురు చూశారు. వారి ఆశలపై ప్రభుత్వం నీళ్ల జల్లింది. ఇక సాగునీటి రంగానికి అరకొర నిధులతోనే సరిపెట్టారు. హంద్రీనీవాకు రూ.122.69 కోట్లు, తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ రూ.193.17 కోట్లు కేటాయించారు. ఇవి సాధారణ వేతనాలకు కూడా సరిపోవు.

ఐదేళ్లలో ప్రాజెక్టులన్నీ పడకేనా.?

2019-20 నుంచి చూస్తే జిల్లాలో సాగునీటి రంగాన్ని వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్న విమర్శలున్నాయి. హంద్రీనీవా ప్రవాహ సామర్థ్యాన్ని ఆరు వేల క్యూసెక్కులకు పెంచుతామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి తొలిసారి అనంతపురం నగరంలో జరిగిన పర్యటనలోనే హామీనిచ్చారు. ఈ మేరకు టెండర్లు కూడా పిలిచారు. పనులు మాత్రం ముందుకు కదల్లేదు. నిధుల కేటాయింపులు జరగలేదు. అంతకు మునుపు పెండింగులో ఉన్న పనులు కూడా ఈ ఐదేళ్లలో ముందుకు సాగలేదన్న విమర్శలున్నాయి. భైరవానితిప్ప ప్రాజెక్టుకు హంద్రీనీవా ద్వారా ఎత్తిపోతల పథకం ద్వారా కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లోని చెరువులన్నింటికీ నీటిని అందిస్తామని ప్రకటించారు. రాయదుర్గం సభలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దీనిపై హామీనిచ్చారు. ఇటీవల కళ్యాణదుర్గం వచ్చినప్పుడు రూ.84 కోట్లు భూసేకరణకు నిధులు విడుదల చేశారు. అవి కూడా ఇప్పటికీ పూర్తిగా రైతులందకలేదు. పేరూరు ఎత్తిపోతల పథకంలో అదనంగా రెండు రిజర్వాయర్లను ఈ కాలంలో పూర్తి చేస్తామని కూడా ప్రకటన ఉంది. ఇప్పటికీ భూసేకరణకు నిధులు కేటాయించలేదు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ పూర్తిగా ఆగిపోయింది. కనీసం మరమ్మతులకైనా రూ.30 కోట్లు ఇవ్వాలని చేసిన అధికారుల ప్రతిపాదనలు అటకెక్కాయి. ఐదేళ్లలో బడ్జెట్ కేటాయింపుల్లేక నిర్వహణ కూడా లేకుండాపోయింది. నీరొచ్చినప్పుడల్లా ఎక్కడ గండ్లు పడుతాయోనన్న గుబులు అందరిలోనూ నెలకొంది. వీటిన్నంటిపై ఓటాన్ బడ్జెట్‌లో ప్రస్తావిస్తారని రైతులు, ప్రజలు ఆశించారు. కానీ ఆ మేరకు ప్రభుత్వం నుంచి బడ్జెట్‌లో సానుకూల స్పందన రాకపోవడం జిల్లా ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసింది.

పరిహారం నామమాత్రమే..

బడ్జెట్‌లో పరిహారంపై రైతులు పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆ దిశగా ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయింపులు జరగలేదు. 2023 సంవత్సరంలో వర్షాభావంతో రైతులు పంటలను తీవ్రంగా నష్టపోయారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించింది. పంటనష్టాన్ని అంచనావేశారు. అనంతపురం జిల్లా పరిధిలో రూ.251 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. వాస్తవంగా పంట నష్టం రూ.6వేల కోట్ల వరకు జరిగి ఉంటుందని రైతుసంఘాల నేతలు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన నామమాత్రపు పరిహారంపై కూడా బడ్జెట్‌లో పూర్తి స్థాయి భరోసాను ఇచ్చే పరిస్థితి కన్పించలేదు. పట్టు రైతులు, చేనేత కార్మికులు, ఇతర వృత్తిదారులకు కూడా బడ్జెట్‌లో కేటాయింపులు జరగలేదు. రహదారులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా నిధులు విడుదల పూర్తి స్థాయిలో జరగలేదు. ఓటాన్ బడ్జెట్ వల్ల జిల్లాకు వనగూరిన లాభం ఏమీ లేదనే భావన ప్రజల్లో వ్యక్తం అవుతోంది.

ఆర్‌ఐపై వైసిపి నాయకుని దాడి

పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండల పరిధిలోని కే లోచర్ల గ్రామంలో వైసిపి నాయకుడు ఆర్‌పై దాడికి దిగాడు. బుధవారం గ్రామ సచివాలయంలో జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా వీఆర్వో రమేష్ రెడ్డి, ఆర్ఐ. దుర్గేష్ విధులు నిర్వర్తిస్తుండగా గ్రామ సర్పంచి గంగులమ్మ కుమారుడు వైసీపీ నాయకుడు నారాయణస్వామి వారిపై దాడికి దిగాడు. వైసిపి నాయకుడు నారాయణస్వామి సచివాలయంలోకి వచ్చి రిజిస్ట్రేషన్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులపై దాడికి దిగాడు. అసభ్య పదజాలంతో దూషించి దాడి చేయడానికి ప్రయత్నించగా సచివాలయ ఉద్యోగులు అడ్డుకున్నారు. తాను తహశీల్దార్ కార్యాలయానికి వస్తే కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఎవడ్రా నువ్వు, నీకు దిక్కెవరు వస్తార'ంటూ బూతులు తిడుతూ దాడికి యత్నించాడు. దీంతో విషయాన్ని బాధితులు తహశీల్దార్, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు ఆర్ఐ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాజారమేష్ తెలిపారు.

ఆర్ఐతో వాదనకు దిగిన వైసిపి నాయకుడు

'సిద్ధం' 18కి వాయిదా

షర్మిల భద్రత ఆమెదే : మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

రాయలసీమకు సంబంధించి రాప్తాడులో ఈ నెల 10వ తేదీ నిర్వహించతలపెట్టిన 'సిద్ధం' సభను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసినట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిలకు భద్రత వారు సొంతంగా పెట్టుకోవాలని సూచించారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తమకు కూడా భద్రత తగ్గించారని, అయినా తాము ఎప్పుడూ అడగ లేదన్నారు. నగరంలోని రోడ్లు భవనాలు అతిథి గృహంలో బుధవారం సాయంత్రం మంత్రి విలేఖరుల సమా వేశంలో మట్లాడారు. గత ఎన్నికల్లో రాయలసీమ నుంచి అత్యధిక స్థానాలు సొంతం చేసు కున్నాం.. ఈ సభకు ప్రజలు భారీగా రావాలని కోరుతున్నామన్నారు. టిడిపి పొత్తులు పెట్టుకోవటం మేము ముందు నుంచి ఊహించిందే.. మా నాయకుడు సింగిల్‌గానే వస్తాడన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి జగన్ పాలన చేస్తున్నారని, కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు మంచి సేవలు అందించారన్నారు. ఇవన్నీ చూసి సిద్ధం సభకు ప్రజలు భారీగా తరలి వస్తున్నారన్నారు.

కానిస్టేబుల్ గణేష్‌కు కన్నీటి వీడ్కోలు

- అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు ◆ హాజరైన బెటాలియన్ డిఐజి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోబోయి వీరమరణం పొందిన 14వ బెటాలియన్ కానిస్టేబుల్ గణేష్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య జరిగాయి. కుటుంబ సభ్యులు బంధువులు, మిత్రులు, తోటి సిబ్బంది కన్నీటి వీడ్కోలు పలికారు. పోలీసు లాంఛనాలతో గణేష్ అంత్యక్రియలను ఆయన స్వగ్రామం ధర్మవరం పట్టణం గుట్టకిందపల్లిలో బుధవారం నిర్వహించారు. బెటాలియన్ డిఐజి వెంకటేశ్వర్లుతోపాటు పలువురు పోలీసు సిబ్బంది హాజరై గణేష్‌కు నివాళులు అర్పించారు. బెటాలియన్ సిబ్బంది పాడేమోసి మిత్రుడు గణేశ్‌పై వారికున్న ప్రేమను చాటుకున్నారు. అంత్యక్రియల సందర్భంగా పోలీసు శాఖ గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు అంత్యక్రియలను పూర్తి చేశారు. ఇక గణేష్‌ను చివరి సారి చూసేందుకు గ్రామస్తులు, మిత్రులు పెద్ద సంఖ్యలో గుట్టకిందపల్లి గ్రామానికి వచ్చారు. గణేష్ మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యవంతం అయ్యారు. పదేళ్లలోపు ఉన్న పిల్లలు ఇద్దరు తండ్రి మతదేహాన్ని చూస్తూ రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

గణేశ్ పార్థివదేహంపై పుష్పగుచ్చాన్ని ఉంచుతున్న బెటాలియన్ డిఐజి వెంకటేశ్వర్లు

నిబద్ధత గల ఉద్యోగిని కోల్పోయాం డిఐజి వెంకటేశ్వర్లు

14వ బెటాలియన్‌లో గణేశ్ ఉద్యోగ భాధ్యత తీసుకున్నప్పటి నుంచి వత్తి పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందారని డిఐజి వెంకటేశ్వర్లు తెలిపారు. అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసిన గణేశ్ వీరమరణం పొందడం బాధాకరం అన్నారు. నిబద్ధత గల ఉద్యోగిని పోలీసు శాఖ కోల్పోవడం తీరని లోటు అన్నారు. గణేశ్ కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల అధ్యక్షులు కుళ్లాయప్ప, మండల కార్యదర్శి శ్రీరాములు, రమణ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాము సమ్మెను తాత్కాలికంగా విరమించుకుంటున్నామన్నారు. తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నా స్థానిక ప్రజా ప్రతినిధి గాని. అధికారులు గానీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. త్వరలో కార్యాచరణ రూపొందించుకొని తిరిగి ఉద్యమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి కేశవ, అధ్యక్షులు కిష్టప్ప, సూరి, సురేంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భాష్యం పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ అపుమతులను అతిక్రమించి ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న భాష్యం పాఠశాల యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. పాఠశాలలో జరుగుతున్న ముందస్తు అడ్మిషన్లను ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎపిఎస్ఎఫ్ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతు భాష్యం పాఠశాల యాజమాన్యం ఎలాంటి అనుమతులు పొందకుండానే పట్టణంలోని డిబి కాలనీలో పాఠశాల కార్యాలయం ఏర్పాటు చేసి అడ్మిషన్లు చేసుకుంటోందన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర జీవనోపాధే లక్ష్యం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

స్వయం సహాయక సంఘ సభ్యులకు సుస్థిర జీవనోపాధి కల్పించడంలో భాగంగా మెప్మా సంస్థ పట్టణ ప్రగతి యూనిట్లకు శ్రీకారం చుట్టింది. బుధవారం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ప్రగతి పట్టణ సమైక్య ద్వారా ఏర్పాటు చేసిన పేపర్ ప్లేట్ల తయారీ యూనిట్ ను మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, కమిషనర్ అంజయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులు జీవనోపాధి కల్పించడంలో భాగంగా మెప్మా సంస్థ ఆధ్వర్యంలో ఈ యూనిట్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ యూనిట్ ద్వారా సంఘ సభ్యులు లాభాలు ఆర్జించాలని అప్పుడే యూనిట్ కు మంచి పేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా అధ్యక్షురాలు సాయి లీల రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కోటా సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, పట్టణ వైసిపి కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు సాయి గీత, కో ఆప్షన్ నెంబర్ రఫీ, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కవిత రెడ్డి, మెప్మా సిబ్బంది రమాదేవి, ఆదినారాయణ, యూనిట్ నిర్వహణ సభ్యులు పి. మహబూబ్‌బీ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించండి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో జరిగే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన బుధవారంతనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో డిప్యూటీ డిఎంహెచ్ఒ సెల్వియా సాల్మన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్. దిలీప్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పి జ్యోతి, జయ దుర్గ, ఎఎన్ఎం లక్ష్మీదేవి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చెప్పినా స్పందించరా..?

మండల మీట్‌లో సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి గ్రామ పంచాయతీలో పర్యటించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సూచించినప్పటికి విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదని, మంత్రి చెప్పినా సమస్యలపై స్పందించారా అని సర్పంచులు, ఎంపిటిసిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిపి రత్నమ్మ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధశారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు సభ్యులు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 10 సర్వ సభ్య సమావేశాల్లో ఎంపిటిసిలు, సర్పంచులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృషికి తీసుకువచ్చినా వాటిని పరిష్కరించక పోతే ఇక సమావేశాలెందుకు ఏర్పాటు చేస్తారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను సత్వర పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి రఘునాథ్ రెడ్డి, జెడ్పీటీసీతో పాటు డిటి ప్రసాద్‌తో పాటు ఆయా శాఖల అధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం

టెలీ కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని జిల్లాలోని ఆయా మండలాల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన బుధవారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య కలసి జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్, కుల గణన, ఎన్నికలకు సంబంధించిన క్లైమ్ లపై సమీక్షించారు. గ్రామ వార్డు సచివాలయాలలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇటీవలే కొత్తగా తహశీల్దార్లు విధుల్లో చేరారని వారు తమ పరిధిలో చేయాల్సిన పనుల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లాలో 253 గ్రామాలను 34,353 వేల మంది లబ్ధిదారులకు గాను ఇప్పటివరకు 5285 ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయన్నారు. సంబంధిత ఆర్డీవోలు, తహశీల్దార్లు తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలో ఉన్న గ్రామ వార్డు సచివాలయాలను సందర్శించి రిజిస్ట్రేషన్ పనులు ఎలా జరుగుతున్నాయో గమనించాలని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుల గణన కార్యక్రమం చేపట్టాలని ప్రత్యేక మొబైల్ యాప్ లో పొందుపరచాలని వెల్లడించారు. సోమందేపల్లి, గాండ్లపెంట, నల్లమాడ, హిందూపురం అర్బన్, పుట్టపర్తి మండలాలలో కుల గణన కార్యక్రమం పురోగతిలో ఉండాలని సూచించారు. క్లెయిమ్‌ల పట్ల నిర్లక్ష్యం వహించిన బిఎల్ఒలపై క్రిమినల్ కేసులు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం :ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ తప్పులు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులకు, సచివాలయ సెక్రెటేరీలకు ఆదేశించారు. బుధవారం హిందూపురం పట్టణంతో పాటు రూరల్ మండల వ్యాప్తంగా పలు సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయాలని, అలాగే పేదలకు మంజూరు చేసిన పట్టాలకు రిజిస్ట్రేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని డిఎల్‌పిఒ శివకుమారి సచివాలయ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని నాలుగు గ్రామ సచివాలయాలను ఆమె తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి కృష్ణకుమార్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మండలంలోని అన్ని సచివాలయాల్లో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తహశీల్దార్ శివశంకర్ నాయక్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని మాల్యవంతం గ్రామ సచివాలయంలో ఆన్‌లైన్‌లో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. లబ్ధిదారులు సైతం వెంటనే తమ పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆనంతరం మాల్యవంతం పంచాయతీ పరిధిలోని మాల్యవంతం, అనంతసాగరం, ఎం.చెర్లోపల్లి, వెంకటగారిపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ మణికుమార్, కార్యదర్శి నాగరత్నమ్మ. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణమండపం నిర్మాణానికి విరాళం

మడకశిర : నియోజకవర్గ పరిధిలోనికాలువేపల్లి గ్రామంలో లక్ష్మీ రంగనాథ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణానికి దాతలు 20వేల రూపాయలు విరాళం అందించారు. రొల్ల మండల పరిధిలోని హెచ్ టి పల్లి గ్రామానికి చెందిన పుట్టమ్మ రంగరాజు తమవంతుగా కళ్యాణ మండపం నిర్మాణానికి 20వేల రూపాయలను విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు రాజన్న, శ్రీరంగప్ప, గోవింద గౌడ్, బండి రమేష్, అర్చకులు రంగనాథ్, తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌గా రంగస్వామి

మడకశిరం : మడకశిర మున్సిపల్ కమిషనర్‌గా రంగస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ ప్రభాకర్ రావు బదిలీ అయిన నేపథ్యంలో ఆయన స్థానంలో రంగస్వామి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు.

సచివాలయాల తనిఖీ

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని నాలుగు గ్రామ సచివాలయాలను ఎంపీడీవో నాగ శేషాచలం రెడ్డి బుధవారం పరిశీలించారు, సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ పక్రియను పరిశీలించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

మడకశిర : పట్టణ పరిధిలో గల సాయినగర్ సచివాలయం 17వ వార్డు లోని జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. డాక్టర్లు నరేష్ కుమార్, కాశీవిశ్వనాథ్, రంగనాథ్, 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్లు పలువురుకి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మునిసిపల్ కమిషనర్ రంగస్వామి, డిప్యూటీ డిఎంహెచ్ఓ మంజువాణి పరిశీలించారు.

గ్రంథాలయం తనిఖీ

పెనుకొండ : పట్టణంలోని శాఖా గ్రంథాలయాన్నిజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్బంగా గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించారు. గ్రంథాలయ పన్ను వసూలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నగర పంచాయతీకి వెళ్లి అక్కడ అధికారులతో గ్రంథాలయ పన్ను బకాయిలను సత్వరమే చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : రొద్దం గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ. బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్బంగా రికార్డులు పరిశీలించారు. గ్రంథాలయానికి రావాల్సిన పన్నులను వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సర్వజనులకు తెలియజేయబడుచున్నది ఏమనగా, మెసర్స్ ఆక్ట్రా సింథెసిస్ ప్రైవేట్ లిమిటెడ్, రుణ సదుపాయం పొందుట కొరకు, **మెసర్స్ హెచ్‌డిఎఫ్‌సి** కు, ఎస్ఆర్ఒ హిందూపూర్‌లో రిజిస్టరైన తేది: 06.01.2024నాటి ఒరిజినల్ సేల్ డీడ్ నం.158/2024 డిపాజిటింగ్‌చేయుట ద్వారా **ఏపిఐఐసి గ్రోత్ సెంటర్, తూమ్‌కుంట గ్రామం, హిందూపురం మండలం, అనంతపూర్ జిల్లా** వద్ద ఉన్న సర్వే నం.లు **97పార్ట్, 98పార్ట్ & 103పార్ట్ లో ప్లాట్ నం.లు229, 230, 231 మరియు 232** ద్వారా కవరుచేయబడిన **7130.07చ.గ.లు లేదా 5961.45చ.మీ.ల విస్తీర్ణపు ల్యాండ్** ను తాకట్టుపెట్టులో ఆసక్తి కలిగియుంది. ఒరిజినల్ లింకు పత్రాలు అనగా., అగ్రిమెంట్ ఆఫ్ సేల్ డీడ్ పత్రం నం. 13454/2011, రెక్టిఫికేషన్ అగ్రిమెంట్ పత్రం నం.112739/2012, సేల్ డీడ్ పత్రం నం.12740/2012 మరియు సర్టిఫికేట్ ఆఫ్ సేల్ పత్రం నం.2865/2022 అనువాటిని మెసర్స్ వరాహి ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించబడలేదు, ఏవైతే, అవి తప్పిపోయినవి మరియు వారు ఎంత వెతికినప్పటికీ కనుగొనలేక పోయారు& అవి లభించలేదు.ఒకవేళ ఎవరైనా పై సదరు ఆస్తి నందు ఏదేని విధమైన హక్కు, టైటిల్ లేదా ఆసక్తి కలిగియున్న, దానిని క్రింది సంతకందారుకి ఈ ప్రకటన ప్రచురించబడిన (7) రోజుల్లోగా మద్దతు పత్రాలన్నింటితో తెలియజేయవలెను.ఒకవేళ (7) రోజుల్లోగా ఏవేని అభ్యంతరాలు అందని పిమ్మట, మెసర్స్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ పై ఆస్తిలో తదుపరి చర్య తీసుకొంటుంది మరియు ఆ తరువాత ఏవేని క్లెయిమను పరిగణించబడదు.

హైదరాబాద్
తేది: 06.02.2024

ఎం. గురుదత్
అడ్వకేట్
ఫ్లాట్ నం.303, ఇ.నం.3-4-831 & 832
రాఘవేంద్ర అపార్టుమెంట్స్,
బర్కత్‌పుర, హైదరాబాద్.
మొబైల్: 9849083087

కదిరి పురపాలక సంఘం
"ఇ" ప్రొక్యూర్ మెంట్

Tender Notice No.1260 to1293/KDR/GGNP/CMDF/GNRL/SAC 2023-24-E1, Dated 08-02-2024

క్రింది తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలువడమైనది.

పని పేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తం
GGMP Funds	15 నెం.	రూ.129.60 లక్షలు
General Funds	16 నెం.	రూ.91.06 లక్షలు
SAC Funds	01 నెం.	రూ.27.00 లక్షలు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్ లోడింగ్ ప్రారంభం తేది :08-02-2024 ఉ॥ 11.00 గం॥లకు
ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్ లోడింగ్ చివరి తేది :22-02-2024 సా॥ 04.30 గం॥లకు
బిడ్ చివరి తేది :22-02-2024 సా॥ 05.00 గం॥లకు
తదుపరి వివరములకు https:/tender.apeprocurment.gov.in "ఇ" ప్రొక్యూర్ మెంట్ ప్లేస్ లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా:-కమీషనర్, కదిరి పురపాలక సంఘం, పోన్ నెం:08494 224091.
Note: Any Addendum/Corringendum/Bid Clarifications/Time Extension Shall Be Issued on The Website Only, No Separate Press Notification Shall Be Issued

కమీషనర్,
కదిరి పురపాలక సంఘం.

ఎన్నికల నిర్వహణ సన్నాహకాలు వేగవంతం

ధర్మవరంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మడకశిరలో పోలింగ్‌కేంద్రాల్లోని సౌకర్యాలపై కలెక్టర్ ఆరా

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఎన్నికల నిర్వహణ సన్నాహకాలను వేగవంతం చేయాలని, ఇంటిపట్టా లబ్దిదారులకు చేసే రిజిస్ట్రేషన్ కార్యక్రమం అధికారులు సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. ఈ మేరకు ఆయన బుధవారం ధర్మవరంలో పర్యటించారు. ముందుగా గుట్టకిందపల్లిలో మోడల్ స్కూల్ ను సందర్శించారు. ఆ పాఠశాల గదులను, పరిస్థితులను పరిశీలించారు. ఈవీఎం, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంగా ఈ పాఠశాలను ఉపయోగించుకోవాలని ఆయన నిర్ణయించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో వెంకటశివారెడ్డి, తహశీల్దార్ రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ రాంకుమార్, డీఎస్పీ శ్రీనివాసులు, సర్వేయర్లతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో ఎన్నికలప్రక్రియ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం మారుతీనగర్, లక్ష్మీచెన్నకేశవపురం సచివాలయ కేంద్రాలకు వెళ్లి అక్కడ సచివాలయ వ్యవస్థకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు జరుగుతున్న తీరును అడిగితెలుసుకున్నారు.

మడకశిర : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచేందుకు మడకశిర నియోజకవర్గానికి సంబంధించి స్థానిక ప్రభుత్వ కళాశాలలోని పలు భవనాలను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. నియోజకవర్గానికి సంబంధించి రిసెప్షన్ సెంటర్, ఇవిఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేసేందుకు అనువైన భవనాలను పరిశీలించారు. మౌలిక సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి గౌరిశంకర్‌రావు, బాల ఆంజనేయులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచేందుకు, హిందూపురం నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూం కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న ఎంజీఎం హైస్కూల్ భవనాలను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పరిశీలించారు. అదే విధంగా రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు తగిన సౌకర్యాలపై పరిశీలన చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, తహశీల్దార్ శివ ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, డిఎస్పి కంజాక్షన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో అన్నా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

భోజనం వడ్డిస్తున్న సామకోటి

పట్టణంలోని సత్యమ్మ దేవాలయం వద్ద అన్న క్యాంటీన్‌ను టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడానికి టిడిపి ప్రభుత్వం ఆనాడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిందన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాని కడుపు కొట్టి అన్న క్యాంటీన్లు రద్దు చేసిందన్నారు. కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని అందించాలన్న ఆశయంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. తన సొంత డబ్బులతో ఈ అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకటేష్, జనసేన నాయకులు డాక్టర్ తిరుపతేంద్ర, ఆరవ వార్డు ఇన్‌ఛార్జి బేకరీ నాయుడు, ఐ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జయప్రకాష్, నాయకులు బుగ్గపల్లి కృష్ణమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

చేనేతల ఆత్మహత్యలకు వైసీపీ అసమర్థ విధానాలే కారణం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

చేనేతల ఆత్మహత్యకు వైసీపీ ప్రభుత్వ అసమర్థ విధానాలే కారణమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతంకాటమయ్య, పట్టణ అధ్యక్షులు పరిశే సుధాకర్ విమర్శించారు. బుధవారం పట్టణంలో 38వ వార్డులో టిడిపి పట్టణప్రచార కమిటి ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. నేతన్నలు నేసిన పట్టుచీరలకు సరైన గిట్టుబాటు ధర లభించక పెట్టుబడి కోసం చేసిన అప్పులు సకాలంలో చెల్లించకలేక ప్రభుత్వం ఆదుకోక చేనేతలు ఆత్మహత్యకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, శీలామూర్తి, రాళ్లపల్లిషరీప్, జిలకరశీన, గోసల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న పరిటాల శ్రీరామ్

నివాళి అర్పిస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు వెంకటక్రిష్ణారెడ్డి

కానిస్టేబుల్ గణేశ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఎర్రచందనం స్మగ్లర్ల అణిచివేతపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అందుకు పర్యావసానంగా ఒక కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయాడని నియోజవకర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్ విమర్శించారు. తిరుపతి సమీపంలో మంగళవారం ఉదయం ఎర్రచందనం స్మగ్లర్లు వాహనంతో ఢీకొట్టిన సంఘటన మృతిచెందిన కానిస్టేబుల్ గణేశ్ భౌతికాయానికి పరిటాలశ్రీరామ్, టీడీపీజిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథిలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎర్రచందనం స్మగ్లర్లను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కానిస్టేబుల్ గణేశ్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గణేష్‌కుటుంబానికి ఆర్థికసాయం : వైసీపీ అరాచకపాలనలో ప్రజలకే కాదు పోలీసులకు కూడా రక్షణ లేకుండాపోతోందని మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శించారు. ధర్మవరంలోని గుట్టకిందపల్లిలో కానిస్టేబుల్ గణేశ్ భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతుడు గణేస్ భార్య అనూషకు లక్షరూపాయలు అందజేశారు. ప్రభుత్వం గణేష్‌కుటుంబానికి భూమితో పాటు కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డిష్ రాజు, అరవిందరెడ్డి, చిలకం సూర్యనారాయణరెడ్డి, బోడగలగిరిధర్, దుస్సాక్రిష్ణా, సరితాల దస్తగిరి, నారాయణస్వామియాదవ్, నబీరసూల్, తుంపర్తి పరమేశ్, కొండాశీన తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సోదరుడు నివాళి : తిరుపతి ఎర్రచందనం దుండగుల చేతిలో మృతి చెందిన ధర్మవరం పట్టణం గుట్టకిందపల్లికి చెందిన కానిస్టేబుల్ గణేష్ మృతదేహానికి బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ప్రభుత్వం మీ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఓటరు జాబితా పారదర్శకంగా తయారుచేయాలి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్


వినతిపత్రం అందజేస్తున్న గోనుగుంట్ల

ధర్మవరంనియోజకవర్గంలో ఓటరు జాబితా తప్పులతడకగా తయారుచేశారని, అధికార పార్టీ నాయకులు చేర్పించిన దొంగ ఓట్లను తొలగించకుండా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆరోపించారు. దొంగ ఓట్ల అంశాన్నిఆర్డీవో వెంకట శివారెడ్డికి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల తీసుకెళ్లారు. నియోజకవర్గంలో చాలా చోట్ల వైసీపీ దొంగ ఓట్లను చేర్పించిందని, దీనిపై విచారణ జరిపి వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. నకిలి ఓట్ల వివరాలను మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల ఆధారాలతో సహా ఆర్డీవోకు నివేదించారు. ఓటరు జాబితాను మరోసారి పరిశీలించి పారదర్శకంగా తయారుచేస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు.

ఉద్యమాల కోసం ప్రజానిధి సేకరణ

ప్రజాశక్తి - కదిరి టౌన్

విరాళాలు సేకరిస్తున్న నాయకులు

ప్రజా ఉద్యమాల కోసం సిపిఎం బుధవారం నుంచి 9వ తేదీ వరకు ప్రజలు నుండి విరాళాలు (ప్రజానిధి) సేకరిస్తుందని సిపిఎం నాయకులు బడా సుబ్బిరెడ్డి, జిఎల్. నరసింహులు తెలిపారు. బుధవారం కదిరి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సిపిఎం నాయకులు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు. నిత్యం ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎంను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న, లక్ష్మీనారాయణ, జెడ్‌పి. శ్రీనివాసులు, దిల్షాద్, నాయకులు సాంబశివ, రమణ, హనుమయ్య, రామ్మోహన్, బాబ్జాన్, నాగార్జున, ముస్తాక్, శాంతిభాయి, మున్ని, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బత్తలపల్లి : అనంతపురం-బత్తలపల్లి జాతీయ రహదారిపై మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి బస్ స్టేజి సమీపాన బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. బత్తలపల్లి ఎస్ఐ పి. శ్రీనివాసులు తెలిపిన వివరాలు... మండలంలోని ఈదుల ముస్టూరు గ్రామానికి చెందిన నాగభూషణ,శివమ్మ దంపతుల కుమారుడు హర్షవర్ధన్(20) బుధవారం రాత్రి బత్తలపల్లి నుండి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళుతూ ముందర వెళుతున్న ట్రాక్టర్ ను వెనుకవైపు నుండి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బొలెరో వాహనం బోల్తా

బత్తలపల్లి : మండల పరిధిలోని పోట్లమర్రి డూపులేట్ వంక వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బొలెరో వాహనం బోల్తా పడింది. బెంగుళూరుకు దోసకాయలు తీసుకుని వెళుతున్న బొలెరో వాహనం ఎదురుగా వస్తున్న ధర్మవరం నుంచి బత్తలపల్లికి వస్తున్న ద్విచక్రవాహన్ని తప్పించే ప్రయత్నంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బొలెరో వాహన డ్రైవర్ హనే, ద్విచక్రవాహనదారుడు పోస్టల్ పెద్దన్న స్వల్పంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో బొలెరోలో ఉన్న దోసకాయలు నేలపాలయ్యాయి.

షార్ట్ సర్క్యూట్ తో కంప్యూటర్ సెంటర్ దగ్ధం

రొద్దం : మండల కేంద్రంలోనికెనరా బ్యాంక్ సమీపంలోని నిరంజన్ కంప్యూటర్ సెంటర్‌లో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దీంతో సెంటర్ దగ్ధం అయింది. కంప్యూటర్, జిరాక్స్ మిషన్, ఫ్రిడ్జ్, యుపిఎస్ బ్యాటరీ మొత్తం కాలి బూడిద కావడంతో దాదాపు 3 లక్షల వరకు నష్టపోయినట్లు బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

గోరంట్ల రూరల్ : త్వరలో జరగనున్న ఎన్నికల సందర్భంగా పెనుకొండ డిఎస్‌పి బాజీ జాన్ సైదా గోరంట్ల మండలంలోని పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. అదేవిధంగా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గురించి సిఐ సుబ్బరాయుడుతో సమీక్షించారు. మండలంలోని కొండాపురం, పులేరు, బూదిలి బుడిదగడ్డ పల్లి, గుమ్మయ్య గారి పల్లి గోరంట్ల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బరాయుడు, హెడ్ కానిస్టేబుల్ రమేష్ నాయక్, పోలీసులు పాల్గొన్నారు.

నేడు వైసిపి కార్యకర్తల అత్యవసర సమావేశం

మడకశిర : పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం వైసిపి కార్యకర్తల అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆపార్టీ పట్టణ కన్వీనర్ పుట్ట కామప్ప తెలిపారు. ఈనెల 11న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరయ్యే సిద్ధం సభ గురించి ఈ సమావేశంలో సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ, మడకశిర శాసనసభ సమన్వయకర్త ఈర లక్కప్ప హాజరవుతున్నారని అన్నారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు,సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు హాజరుకావాలని కోరారు.

ఘనంగా డ్రైవర్స్‌డే

కదిరి అర్బన్ : పట్టణంలోని డ్రైవర్లు, వాహన యజమానులు, క్లీనర్లు బుధవారం డ్రైవర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవాణా శాఖ అధికారి ఎంఎస్ వరప్రసాద్ డ్రైవర్లకు వాహనదారులకు పలు సూచనలు సలహాలు అందించారు. డ్రైవర్ వృత్తి బాధ్యతతో కూడుకున్నదని అన్నారు.

కదిరి టౌన్ : వాహన దారులు అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ సూచించారు. పట్టణంలోని బేరిపల్లి జైన్ స్కూల్‌లో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రోడ్డు భద్రత గురించి ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులు సాగర్, జయగుప్త తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్ఆర్ ఆసరా పంపిణీ

కదిరి టౌన్ : వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా స్థానిక పివిఆర్ బ్రాండ్ కళ్యాణమండపంలో గురువారం లబ్ధిదారులకు వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. నాలుగో విడత మొత్తం నగదు 953 సంఘాలకు చెందిన 9404 మంది సభ్యులకు రూ.5.91 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘ సభ్యులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గోరంట్ల రూరల్ : మండలం లోని మల్లాపల్లి పంచాయతీ కొత్తపల్లి లో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను వైసిపి రైతు విభాగం అధ్యక్షుడు, జిల్లా సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అగ్రి డైరెక్టర్ పాటూరి లక్ష్మి రెడ్డి, సర్పంచి శివానంద, ఎంపీపీ ప్రమీల మూర్తి, మల్లికార్జున, హుస్సేన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

పుట్టపర్తి రూరల్: వన్ స్టాప్ కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల నియామకానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మికుమారి తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐసిడిఎస్ అనుబంధంలో ఉన్న నిర్ణీత ప్రొఫార్మాలో ఏడు రోజులలోపు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

కదిరి అర్బన్ : రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని స్పేస్ డిగ్రీ కళాశాలలో ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో కదిరి డిపో మేనేజరు బి.మైనోద్దీన్ రోడ్డు నియమాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనపర్చిన వారికి ఆర్టీసీ తరపున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాధిక్, అసిస్టెంట్ మేనేజర్లు హరిమోహన్, హరిత, రామక్రిష్ణ, స్టోర్ సూపర్‌వైజరు నబీరసూల్, సిబ్బంది షామీర్, గనే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే బీసీల అభివృద్ధి

ప్రజాశక్తి - గోరంట్ల రూరల్

పెనుగొండ గడ్డ టిడిపి అడ్డా అని వచ్చే ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారధి అన్నారు. మండల పరిధిలోని గుమ్మయ్య గారిపల్లి వద్ద ఉన్న ఎం ఎం ఎస్ పక్షన్ హాల్‌లో టిడిపి ఆధ్వర్యంలో జయహో బిసి సభ బుధవారం నిర్వహించారు. ఈ సభకు భారీగా తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారధి, పరిశీలకులు నరసింహారావు, జిల్లా ప్రధానకార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బికె పార్థసారధి మాట్లాడుతూ టిడిపి హయాంలో అనేక సంక్షేమ పథకాలు బిసిల కోసం కేటాయించామన్నారు. వైసిపి ప్రభుత్వం బిసిలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వైసిపిలో పెనుగొండకు వలస పక్షులు వస్తున్నాయని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సోముశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, జిల్లా మైనారిటీ సహాయ కార్యదర్శి అజంతుల్లా, బెల్లల్లా చెరువు చంద్ర, కురుమాల జయరాం, నర్సంపల్లి శ్రీనివాసులు,బీరే వేణు,వడ్డెర సాధికార రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, కమ్మవారిపల్లి మాజీ సర్పంచి సుధాకర్ రెడ్డి, గిరిధర్ గౌడ్ , ఉమర్ ఖాన్, నీలకంఠ రెడ్డి, మనోహర్, నరేష్, నరేంద్ర తదితరులతో పాటు పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమందేపల్లి : టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు పార్థసారధి అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచే సత్తా ఒక్క చంద్రబాబునాయుడుకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర సాధికారక సభ్యులు సగర గోపాల్, ఈశ్వర్, నాగమణి, కన్వీనర్లు సిద్ధ లింగప్ప, నరహరి, సిద్ధయ్య, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ వి ఎస్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు వహీద్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, పర్వీన్ భాను, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోంపాళ్యం నాగభూషణ, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి సరోజమ్మ రజక సంఘం నియోజకవర్గ అధ్యక్షుల వేమన తదితరులు పాల్గొన్నారు.

గోరంట్లలో మాట్లాడుతున్న బికె. పార్థసారధి

కదిరిలో నిర్వహించిన సమావేశంలో టిడిపి నాయకులు

కదిరి టౌన్ : బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఆపార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, పరిశీలకులు వహీద్ అన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, రూరల్ కన్వీనర్ చెన్నకేశవులు అధ్యక్షతన కదిరిలోని ఎస్వీ ఫంక్షన్ హాల్లో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కదిరి నియోజకవర్గ నాయకులు బాబ్జాన్, శ్రీరాములు, నాగప్ప, నారాయణస్వామి, గంగులప్ప, కృష్ణమూర్తి, బీసీ కమిటీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.